


జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

# మహబూబ్‌నగర్

నాగర్‌కర్నూల్ వనపర్తి

జోగులాంబ నారాయణపేట

ఆదివారం 3 ఆగస్టు 2025 పేజీలు : 10





## ఎర్ర జెండానే పేదలకు అండ

## ప్రజా పోరాటాలకు సిద్ధంకావాలి

సీపీఐ జాతీయ సమితి సభ్యులు చాడ వెంకటరెడ్డి

# సంక్షేమం కోసం లక్ష కోట్లు ఖర్చు చేశాం



ప్రపంచానికే ఆకర్షించే విధంగా టూరిజం

పేదవాడు ఆత్మగౌరవంగా బ్రతికే విధంగా అవకాశాలు

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ తో మన ప్రాంతానికి అన్యాయం

ఎక్సైజ్ శాఖ టూరిజం పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు




## పదవతరగతి వార్షిక పరీక్షల్లో నూరు శాతం ఫలితాలు సాధించాలి

సెప్టెంబర్ ఒకటి నుండి ప్రత్యేక తరగతులు నిర్వహించాలి


జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

## జర్నలిస్టుల మనోభావాలను దెబ్బతీసిన రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలి



# సంక్షేమం కోసం లక్ష కోట్లు ఖర్చు చేశాం





- ప్రపంచానికే ఆకర్షించే విధంగా టూరిజం
- పేదవాడు ఆత్మగౌరవంగా బ్రతికే విధంగా అవకాశాలు
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ తో మన ప్రాంతానికి అన్యాయం
- ఎక్సైజ్ శాఖ టూరిజం పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**నాగర్ కర్నూల్ ఆగస్ట్ 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమం కొరకు లక్ష కోట్లు ఖర్చుపెట్టిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం నాగర్ కర్నూలు జిల్లా నియోజకవర్గంలోని కొల్లాపూర్ కేంద్రం రాజాకోట దగ్గర ఏర్పాటు చేసిన నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో నూతనంగా నిర్మించనున్న 33/11 కెవి విద్యుత్ ఉప కేంద్రాలను ఎస్పీడీసీఎల్ సిఎండి ట్రాన్స్కో ఎమ్మెల్యేలు తోడి మెగా రెడ్డి, రాజేష్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే వంశీకృష్ణ, ఎంపీ మల్లు రవి ఎక్సైజ్ టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు లతో కలిసి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క శంకుస్థాపనలు చేశారు. అనంతరం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలు స్వేచ్ఛగా అభిప్రాయాలు చెప్పే అధికారానికి ఈ ప్రజా ప్రభుత్వంలో ఇచ్చాం, ప్రజల ఆలోచనలే మా ఏజెండాగా పనిచేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈరోజు 65.65 కోట్ల అంచనా వ్యయంతో ఏడు విద్యుత్ ఉప కేంద్రాలను నేడు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందన్నారు. ప్రతినెల 6500 కోట్లు వడ్డీ కడుతున్నామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలు 200 కోట్లు సార్లు ఉచితంగా ప్రయాణం చేశారని ఈ ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం 6680 కోట్ల రూపాయలు ఆర్టీసీ సమస్త కు చెల్లించడం జరిగిందని ఆయన వ్యాఖ్యానించారు. కాగా నియోజవర్గానికి 3500 చొప్పున చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల మొదటి విడతలో పేదల ఇందిరమ్మ గృహాలకు 22 వేల ఐదు వందల కోట్లు ఖర్చు చేస్తూ, రాష్ట్రంలో వడివడిగా ఇందిరమ్మ గృహాల నిర్మాణం జరుగుతున్నాయన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గంలో గతంలో ఇన్చార్జిగా ఉన్నప్పుడు ఇక్కడే రాజకీయ ఓనమాలు నేర్చుకున్నాన ని ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి వివరించారు. ఈ ప్రాంతంలో ప్రపంచానికే ఆకర్షించే విధంగా టూరిజం హబ్ ఏర్పాటు చేస్తామని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. అదేవిధంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పోతిరెడ్డిపాడు కాల్వ ద్వారా కృష్ణా జలాలను ఇప్పటికే భారీగా తరలించుకు పోతున్నారని తద్వారా పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ విస్తరణతో మన ప్రాంతానికి కృష్ణ జలవాటల్లో తీవ్ర అన్యాయం జరిగిందని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు. అదేవిధంగా ఈ ప్రాంతా నీటి సమస్య తీరాలంటే వెల్టూరు, చిన్న మర్రి మధ్య కృష్ణా నదిపై డ్యామ్ నిర్మించాల్సిన అవసరం ఉందని ఒక ఎకరం ముంపు ముప్పు లేకుండా సుమారు 60 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని మీ సహకారం కూడా కావాలని ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రిని మంత్రి కోరారు. అదేవిధంగా కొల్లాపూర్ లో విద్యాభివృద్ధికి ఇంజనీరింగ్ పాలిటెక్నిక్ ఐటిఐ కాలేజీలను ఏర్పాటు చేయాలని సూచించారు. శ్రీశైలం ప్రాజెక్టు ముంపు బాధ్యత బాధితులకు 98 జీవో ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాల్సి ఉండే కానీ అది నెరవేరలేదని వారి కనీసం పంచాయతీ సెక్రెటరీ లేదా లష్కర్ ఉద్యోగాలు ఇవ్వాలని లేకపోతే ఒక కుటుంబాన్ని 25 లక్షల నష్టపరిహారం చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఎంపీ మల్లురవి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే, అభివృద్ధిలో ముందుకు కొనసాగుతుందని అన్నారు కొల్లాపూర్ నియోజక వర్గంలో దాదాపుగా 100 కోట్ల రూపాయల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులను ఉపముఖ్యమంత్రి తో ఏర్పాటు చేసుకోవడంఅభినందనీయమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఒక్కొక్కటిగా హామీలు నెరవేస్తున్నామని ఎంపీ మల్లు రవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్లా కొత్వాల్ డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి అదనపు కలెక్టర్లు అమరేందర్ దేవసాయం గద్వాల మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సరిత సంబంధిత శాఖ అధికారులు నియోజకవర్గ ప్రజలు ప్రజాప్రతిని తదితరులు పాల్గొన్నారు

## లీగల్ ఎయిడ్ క్లినిక్ తో ప్రజా సమస్యల పరిష్కారం

–న్యాయ సేవ సంస్థ సెక్రటరీ నసీమ్ సుల్తాన



**నాగర్ కర్నూల్ : ఆగష్టు 02 ప్రజా జ్యోతి** రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం కల్వకుర్తి పట్టణంలో తహసిల్దార్ కార్యాలయంలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నాగర్ కర్నూల్ సెక్రెటరీ నసీం సుల్తానా మాట్లాడుతూ ఈ ఎయిడ్ క్లినిక్ లో ప్రజా సమస్యలకు న్యాయవాదులు సమ పరిష్కారానికి కృషి చేస్తారని,సమాజంలో ఉన్న అన్నదమ్ముల అక్క చెల్లెల భూ తగాదాలను న్యాయవాదులు లీగల్ ఎయిడ్ క్లినిక్ ద్వారా తగు పరిష్కారం చేస్తారని అన్నారు.సమాజంలో కొంతమంది తల్లిదండ్రులను సరిగా చూసుకోవడం లేదు కనుక వృద్ధులకు సరైన పోషణ అందడం లేదని అటువంటివారు మన లీగల్ ఎయిడ్ క్లినిక్ ను సందర్శించినట్లయితే సహాయం, న్యాయసేవ అందించడం జరుగుతుందని, పట్టణ ప్రాంతాలలో యువకులు మత్తుపదార్థాలకు బానిసలుగా మారి జీవితాలను పాడుచేసుకుంటు సమయాన్ని వృధా చేసుకుంటున్నారని, అటువంటి వారికి లీగల్ ఎయిడ్ క్లినిక్ సహకరిస్తుందని ఈ సదావకాశాన్ని కల్వకుర్తి ప్రజలు ఉపయోగించుకొవాలన్నారు. క్లినిక్ ను సందర్శించి ఇక్కడ అందించే సలహాలు సూచనలు పొంది సుఖ సంతోషాలతో జీవితాన్ని గడపాలని లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో కావ్య జాడా జూనియర్ సివిల్ జడ్జ్ కల్వకుర్తి, సుభాష్ చంద్రబోస్ లీగల్ ఎయిడ్ క్లినిక్ అడ్వకేట్, తహసిల్దార్ కల్వకుర్తి,పత్రికా సోదరులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎర్ర జెండా నే పేదలకు అండ ప్రజా పోరాటాలకు సిద్ధంకావాలి






కల్వకుర్తి,ఆగస్టు 2 (ప్రజా జ్యోతి): దేశంలో రోజు రోజుకు పెరిగిపోతున్నఅసమానతలు, కార్మికులపై దాడులు, రైతులకు అన్యాయం, విద్యార్థుల నిరుద్యోగ భవితవ్యం వంటి సమస్యల క్రమంలో, ప్రజల పక్షంలో నిలబడి ఉద్యమించే పార్టీలు, ప్రజాపక్ష శక్తులు మరింత బలపడాల్సిన అవసరం స్పష్టంగా కనిపిస్తోందని సీపీఐ జాతీయ సమితి సభ్యులు చాడ వెంకట్ రెడ్డి అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ నాగర్‌కర్నూలు జిల్లా మూడవ మహాసభలు శనివారం నాడు స్థానిక శుభం గార్డెన్‌లో కొనసాగిన రెండవ రోజు ప్రతినిధుల మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రతినిధుల సభకు వార్ల వెంకటయ్య, బి. శ్రీనివాస్, వెంకటమ్మ లు అధ్యక్ష వర్గంగా నడిపించారు. ఈ సందర్భంగా చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఎర్ర జెండా పేదలకు అండ. దేశంలో సొత్తు కొందరిదే, శ్రమ వందల కోట్ల మందిదే. ఈ అన్యాయాన్నిఎదుర్కొనాలంటే ప్రజలందరూ పోరాటానికి సిద్ధంగా ఉండాలి," అని స్పష్టం చేశారు.వామపక్ష శక్తులుగా, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాటం సాగించే పార్టీగా సీపీఐ ముందడుగు వేస్తోందని చెప్పారు. మత రాజకీయాలకు వ్యతిరేకంగా, ప్రజల అసలు అవసరాలకే ప్రాధాన్యతనిస్తూ, నూతన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ ఉద్యమంలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు.సిపిఐ జిల్లా కార్యదర్శి బాల నరసింహ మాట్లాడుతూ ప్రస్తుతం నాగర్ కర్నూల్ జిల్లా ప్రజల వ్యవసాయానికి జీవనాధారం అయినా మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని శ్రీశైలం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ పైన చేపట్టాలని డిమాండ్ చేస్తూ కొల్లాపూర్ నుండి మహబూబ్ నగర్ వరకు పాదయాత్ర చేసి కలెక్టర్ కార్యాలయం ముట్టడించడం ధర్నాలు, రాస్తారోకోలు అప్పటి జిల్లా వ్యాప్తంగా మండల కేంద్రాలలో అనేక దఫాలుగా ఆందోళనలు నిర్వహించి,. మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని సాధించడంలో ముందు వరుసలో నిలిచిన పార్టీ సిపిఐ మాత్రమే. నాగర్ కర్నూల్ జిల్లాలో లభ్యమవుతున్న వనరులను ఉపయోగించి కాగితం పరిశ్రమ, ఎసిమెంట్ పరిశ్రమ, మామిడి ఆధారిత పరిశ్రమలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొస్తున్న పార్టీ సిపిఐ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలని నిరంతరం ప్రజల పక్షాన ప్రభుత్వాలను ప్రశ్నిస్తున్న పార్టీ సిపిఐ మాత్రమే. 100 సంవత్సరాలుగా ప్రజల కోసం అనేక బలిదానాలు త్యాగాలు చేసిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర సభ్యులు హెచ్ ఆనంద్ జీ ఎస్.ఎండి ఫయాజ్, కేశవులు గౌడ్, డియచ్పియస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారేపాక అనిల్ కుమార్ జిల్లా కార్యవర్గ సభ్యులు నరసింహ,యేసు, విజేయుడు, ఇందిరమ్మ, ఈర్ల చంద్రమౌళి, కొమ్ము భరత్, పులిజాల పరశురాములు, డాక్టర్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించడం మన బాధ్యత

**ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

**కల్వకుర్తి ఆగస్టు 2( ప్రజా జ్యోతి):** ఆధ్యాత్మిక వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించడమే మన బాధ్యత అని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. శనివారం కల్వకుర్తి మండల పరిధిలోని లింగసాని పల్లి గ్రామంలో పునర్నిర్మాణం చేసిన శివాలయ రామాలయాలని సందర్శించారు దేవాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది, ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించిమాట్లాడుతూదేవాలయాలు పునర్నిర్మాణాలు మనసంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించే విలువైన సంపద అని,వీటిని కాపాడుకోవడం మన బాధ్యత అని, సమాజంలో, ప్రజలలో భక్తి భావం,శాంతిని పెంచే గొప్పమార్గాలని, దేవాలయాల రక్షణ మన బాధ్యత అని తెలియజేస్తూలింగసానిపల్లి గ్రామంశివాలయ, రామాలయ దేవాలయ నిర్మాణం చాలా పెద్ద ఎత్తున గొప్పగా చేపట్టడం సంతోషకరమని తెలుపుతూ, తన వంతు సహకారంగా దేవాలయ అభివృద్ధికి తోడ్పాటును అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా.. గ్రామస్తులు,దేవాలయ కమిటి సభ్యులు మాట్లాడుతూ... సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గ దేవాలయాల అభివృద్ధికి నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున సహాయ



సహకారాలు అందిస్తున్నారని, మా దేవాలయాన్ని సందర్శించి,అభివృద్ధికి తన వంతు తోడ్పాటును అందిస్తున్నందుకు ఆనందంగా ఉందని, వారికి ఆంజనేయస్వామి ఆశీస్సులతో గొప్ప లక్ష్యాలను చేరుకోవాలని కోరుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు సంగెం రాములు, శేఖర్ రెడ్డి, వినోద్ రెడ్డి, బృంగి కిరణ్ కుమార్, వెంకటేశ్వర్లు, నాగరాజు, సత్యం, శ్రీనివాసాచారి, మల్లయ్య, మనెమ్మ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం తయారు చేయాలి

**జ్యోతిబాపూలే తెలంగాణ బి.సి సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్**



**మహబూబ్ నగర్ ఆగస్టు 2 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** పట్టణం లోని సారిక టౌన్ షిప్ వద్ద ఏర్పాటు చేసిన భూత్పూర్ మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ బి.సి.సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను కలెక్టర్ విజయేందిర బోయి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్, డార్మెటరీ తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, నిత్యావసర సరుకులను పరిశీలించారు. మెనూ బోర్డును పరిశీలించి, మెనూకు అనుగుణంగా భోజనం అందిస్తున్నారా లేదా అన్నది గమనించారు. ఆహార పదార్థాలను భద్రపరిచే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, పరిశు భ్రమైన వాతావరణంలో భోజనం తయారు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఆహార పదార్థాలు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. 5,10 వ తరగతి విద్యార్థినిలతో మాట్లాడారు. ఎలా చదువుతున్నారు. వసతులు ఎలా ఉన్నాయి, భవిష్యత్ ప్రణాళికలు ఏమిటి చర్చించారు. ఆయా సబ్జెక్టులలో వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తించి ప్రత్యేక బోధన అందిస్తూ, మరింత మెరుగైన ఫలితాలు వచ్చేలా కృషి చేయాలన్నారు. అధ్యాపకులు, వ్యాయామ ఉపాధ్యాయులు, సిబ్బంది అందరూ సమయ పాలన పాటిస్తూ, అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. పర్యవేక్షణ అధికారి ఎల్లవేళలా అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని అన్నారు.

## ఈ.వి.ఎం. గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి.విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ ఆగస్టు 2 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** జిల్లా కలెక్టర్ కార్యాలయం లో వున్న ఈ.వి.ఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ బి.విజయేందిర బోయి శనివారం తనిఖీ చేశారు. నెలవారీ తనిఖీ లో భాగంగా కలెక్టరేట్ లో గల ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ముందుగా గోడౌన్ సీల్ ను, సి.సి.కెమెరాలు, భద్రత ను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవ్వరినీ లోపలికి అనుమతించరాదని అధికారులను, సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. జిల్లా కలెక్టర్ తో పాటు, ఎన్నికల డి.టి.జాఫర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పదవతరగతి వార్షిక పరీక్షల్లో నూరు శాతం ఫలితాలు సాధించాలి

- సెప్టెంబర్ ఒకటి నుండి ప్రత్యేక తరగతులు నిర్వహించాలి :జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి




**మహబూబ్ నగర్ ఆగస్టు 2 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదివే విద్యార్థులందరూ పరీక్షలలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా బోధన అందించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని మిని సమావేశ మందిరం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంఈఓలు, కాంప్లెక్ హెడ్ మాస్టర్ లు, 80 శాతం కంటే తక్కువ ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తో వెబెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు పాఠ్యాంశాలను అర్థం చేసుకోవడంలో ఇబ్బందులు, పరీక్షల భయం, వారిపై వారికి నమ్మకం లేకపోవడం వంటివి ఉందని. విద్యార్థులకు అర్థమయ్యేలా వారికి పాఠ్యాంశాలను నేర్పించాలని. విద్యార్థులకు బేసిక్స్ నేర్పించాలని. విద్యారులలో బాగా చదివే వారిని, చదవని వారిని గుర్తించి ఆ విద్యార్థులకు అదనపు తరగతులు నిర్వహించాలని, బేసిక్స్ ను నేర్పించాలని, నిధానంగా నేర్చుకునే విద్యార్థులపై ఎక్కువ శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందని అన్నారు. విద్యార్థులు గణితం, సైన్స్, ఇంగ్లీష్, హిందీ సబ్జెక్టులలో వారికి పాఠ్యాంశాలను వారికి అర్థమయ్యేలా శ్రద్ధతో వారికి నేర్పించాలని. గత సంవత్సరం పదవ తరగతి పరీక్షలలో పాఠశాలలో ఎనబై శాతం కంటే తక్కువ ఉత్తీర్ణత ఎందుకు వచ్చిందని, ఎంత మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు, సంబంధిత హెడ్ మాస్టర్ల ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి పరీక్షల్లో అందరూ విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి పాఠశాలలోనీ పదవ తరగతి విద్యార్థులు వంద శాతం ఉతీర్ణతను సాధించేలా హెడ్ మాస్టర్లు, టీచర్లు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. సెప్టెంబర్ ఒకటి నుండి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. విద్యార్థులకు బ్లాక్ బోర్డు క్లాసులతో పాటు డిజిటల్ క్లాస్ రూమ్ ఐ.ఎఫ్.పి. ప్యానెల్ వంటి వాటిని ఉపయోగించుకొని వారికి తరగతులను నిర్వహించాలని, టీచింగ్- లెర్నింగ్ మెటీరియల్స్ ను ఉపయోగించాలని, అపార ఐడి కార్డులు, విద్యార్థులకు వండే ఆహారాన్ని గ్యాస్ స్టవ్ పై మాత్రమే తయారు చేయాలని, పాఠశాలల్లో విద్యార్థుల టాయిలెట్స్, సిసి టీవీ కెమెరాలు, సైన్స్ ల్యాబ్స్ ఏర్పాటు నిర్మాణం, పాఠశాల, జూనియర్ కళాశాలల భవన నిర్మాణ పనులు, భవిత సెంటర్లు, అంగన్వాడి కేంద్రాలు, వంటి సంబంధిత అంశాలపై కలెక్టర్ సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుని, నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో డీఈఓ ప్రవీణ్ కుమార్, ఈడబ్ల్యూఐడిసి ఈఈ రామచంద్రం, సీఎంఓ బాలు యాదవ్, ఎ.ఎం.ఓ. దుంకుడు శ్రీనివాస్, ఇతర ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## ఫేక్ అటెండెన్స్ నమోదు చేసిన ఇద్దరు పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్

**గద్వాల ఆగస్టు02(ప్రజా జ్యోతి ప్రతినిధి):**జోగులాంబ గద్వాల జిల్లాలోని మల్దకల్ మండలంలోని విఠలాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి తిరుమలేశ్,గట్టు మండలంలోని బోయలగూడం గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ లను ఫేక్ డీఎస్ఆర్ అటెండెన్స్ జరిగినది.జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం,జిల్లాలోని ప్రతి పంచాయతీ కార్యదర్శి ప్రతి రోజు ఉదయం 11:00 గంటల లోపు తప్పనిసరిగా లైవ్ డి ఎస్ ఆర్ ఫేస్ రికగ్నైజేషన్ యాప్ లో నమోదు చేయవలసిందిగా ఆదేశించనైనది. లైవ్ డీఎస్ఆర్ నమోదు చేయకపోతే లేదా ఫేక్ డీఎస్ఆర్ నమోదు చేసినచో కఠిన క్రమశిక్షణ చర్యలు తీసుకోబడతాయి.కావున, జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శులు పూర్తి బాధ్యతతో, సమయానికి తమ విధులను నిర్వహించగలరని తెలిపారు.

## జడ్చర్లలో ఫేక్ ఆటోమొబైల్ వస్తువుల విక్రయం

-ద్విచక్ర వాహనాల ప్లాస్టిక్ స్పేర్ పార్ట్స్ పై బ్రాండెడ్ కంపెనీల లేబుల్స్

-గుజరాత్ కు చెందిన కంపెనీ జయ ఇండస్ట్రీస్ సాయి జెన్యూన్ పార్ట్స్ పేరుతో విక్రయం

-విచారణ చేపడుతున్న జడ్చర్ల పోలీసులు



**జడ్చర్ల : ఆగస్టు 02 (ప్రజా జ్యోతి)** జడ్చర్ల పట్టణంలోని బాబా రాందేవ్ ఆటోమొబైల్స్ షాప్ లో వివిధ రకాల ద్విచక్ర వాహనాల స్పేర్ పార్ట్స్ బ్రాండెడ్ కంపెనీలైన హీరో, హోండా, షైన్, యూనికాన్,బజాజ్, కంపెనీల లేబుల్ స్టిక్కర్లతో విక్రయాలు చేస్తున్నారు ఈ ఘటనపై సమాచారం అనుకున్న జడ్చర్ల పట్టణ సీఐ కమలాకర్ ఎస్ఐ ఖాదర్ తో కలిసి ఆటోమొబైల్ షాప్ తో పాటు వారి గోడౌన్ పరిశీలించగా భారీ ఎత్తున స్పేర్ పార్ట్స్ దర్శనమిచ్చాయి. సుమారు 3 లక్షల 75 వేల పైచిలుకు ఉంటుందని వాటన్నిటిని ప్రస్తుతం సీజ్ చేశారు. గుజరాత్ రాష్ట్రానికి చెందిన కంపెనీ అయిన జై ఇండస్ట్రీస్ సాయి జన్యూన్ పార్ట్స్ పేరుతో ఉన్న బిల్లులతో జడ్చర్ల పట్టణంలో దిగుమతులు చేసుకొని వివిధ రకాల బ్రాండెడ్ కంపెనీ ల స్పేర్ తో అమ్మకాలు చేపడుతున్నారని ఈ ఘటనపై మ్యానుఫ్యాక్చర్ చేస్తున్న గుజరాత్ రాష్ట్రానికి చెందిన జై ఇండస్ట్రీస్ కంపెనీతో బ్రాండెడ్ కంపెనీలకు ఏమైనా ఇన్వైస్ ఉన్నాయా అనే కోణంలో విచారణ చేపడుతున్నామని ఇన్వైస్ లేకుంటే చట్టపరంగా చర్యలు చేసుకుంటామని సీఐ కమలాకర్ తెలిపారు.

## తెలంగాణ మోడల్ స్కూల్ గా బోయపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాల



**మహబూబ్ నగర్ ఆగస్టు 2 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** జిల్లా కేంద్రంలోని బోయపల్లి ప్రాథమిక, పాఠశాల జడ్.పి ఉన్నత పాఠశాలను శనివారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తో కలిసి సందర్శించారు. ప్రాథమిక పాఠశాల తరగతి గదులను పరిశీలించారు విద్యార్థులతో సంభాషించారు విద్యార్థులు చక్కగా అభినయ గేయాలు పాడినందుకు వారిని అభినందించారు. తెలంగాణ మోడల్ పాఠశాలగా ఎంపిక విషయం లో పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో అంగన్ వాడి పూర్వ ప్రాథమిక కేంద్రం ను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో జడ్పీహెచ్ఎస్ బోయపల్లి ప్రధానోపాధ్యాయురాలు కవిత , ప్రాథమిక పాఠశాల హెచ్ఎం హరినాథ్ లు ఉన్నారు.

## కేవలం దోపిడీ చేయడానికి కాళేశ్వరం ప్రాజెక్టు పేర్లు అంచనాలు మార్చారు

-కాళేశ్వరం అవినీతిలో భాగ్యస్యములైన వారందరిపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

-మహబూబ్ నగర్ ఎంపీ బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ



**జడ్చర్ల : ఆగస్టు 02 (ప్రజా జ్యోతి)** కాళేశ్వరం కమిటీ నివేదిక ద్వారా ప్రాజెక్ట్ నిర్మాణంలో ఎంత అవినీతి జరిగిందో మనకు అర్థమవుతుంది కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఎవరికైతే ఈ ప్రాజెక్టు అవినీతిలో భాగస్వామ్యం ఉందో వారందరి పైన కూడా చర్యలు తీసుకోవాలని మహబూబ్ నగర్ ఎంపీ బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నారు శనివారం రాత్రి జడ్చర్ల పెద్దగుట్టపై వెలసిన రంగనాయక స్వామి ఉత్సవాల్లో భాగంగా ఆలయాన్ని సందర్శించి రంగనాయక స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కాల్వ రామ్ రెడ్డి దంపతులు ఎంపీ డీకే అరుణ ను ఆలయ సాంప్రదాయ ప్రకారం సన్మానించి స్వామివారి ప్రసాదాన్ని అందించారు ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మీడియాతో మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టును కేవలం దోపిడీ చేయడానికి ప్రాజెక్టు పేర్లు మారుస్తూ అంచనాలు పెంచుతూ అడ్డగోలుగా ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారని ప్రాజెక్టు అడ్డగోలుగా నిర్మాణం జరిగిందని ఎలాంటి డిజైన్ లేకుండా సొంత నిర్ణయాలతోటి లోకబోయిష్టం తోటి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టారని స్పష్టమైందని దీనికి బాధ్యులైన అందరి పైన కూడా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎంపీ డిమాండ్ చేశారు ఎంపీ వెంట బిజెపి రాష్ట్ర కార్యదర్శి పద్మజా రెడ్డి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితీ రెడ్డి ,పట్టణ అధ్యక్షుడు అమర్నాథ్ గౌడ్ ఎంబి బాలకృష్ణ, బాలవర్ధన్ గౌడ్ బిజెపి నాయకులు తదితరులు ఉన్నారు.

# చిన్నంబావి మండల బిజెపి, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకుల అక్రమ అరెస్ట్

**చిన్నంబావి మండలం, ( ప్రజా జ్యోతి) ఆగస్టు 2 శనివారం** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు ఇదెక్కడి న్యాయమండీ  మీరు చిన్నంబావి మండలానికి మంచి కార్యక్రమానికి వస్తున్నారు. ప్రతిపక్ష పార్టీలుగా మేమంతా స్వాగతిస్తాం కానీ మీ పర్యటనను అడ్డుకుంటామని మేము ఎక్కడ చెప్పలేదు అయినా మమ్మల్ని అక్రమంగా పోలీస్ స్టేషన్లకు తీసుకెళ్లి నిర్బంధం చేస్తున్నారు. ఇదెక్కడి న్యాయం ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క గారు మేము ఈ చిన్నంబావి మండలంలో ఎన్నో సమస్యలు ఉన్నాయి. వాటిని నెరవేర్చ బాధ్యత మీది, ప్రభుత్వానిదే కదా, వాటిలో శ్రీశైలం నిర్వాసితులకు 98 జీవోను అమలుపరిచి ఉద్యోగాలు  ఇవ్వచ్చు కదా, సింగోటం నుండి గోపాలదిన్నె రిజర్వాయర్కు లింకు కెనాల్ ను త్వరగా పూర్తిచేసి రైతులకు సాగునీరు పుష్కలంగా ఇవ్వచ్చు కదా, ఇలా అతి ముఖ్యమైన మేము కోరుతున్నాము. ఇలా సమస్యలు మీ దృష్టికి తీసుకురావడానికి చాలా మంది ప్రయత్నం చేస్తున్నారు. కానీ ఇలా అక్రమ నిర్బంధాలు అరెస్టులు ఎందుకు చేయాలి ప్రతిపక్ష పార్టీల నాయకుల గొంతులు నొక్కలేరు. అధికారం ఉందని ఎప్పుడు పడితే అప్పుడు అక్రమ అరెస్టులు చేయిస్తే భవిష్యత్తులో మీకు ప్రజలే సరైన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా అబద్ధాలతో కాలయాపన చేస్తూ



నాటకాలు ఆడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం మీరు ఎన్నిసార్లు అక్రమ అరెస్టులు చేయించిన గోడకు కొట్టిన బంతిలాగానే ప్రజల తరఫున మా గొంతు వినిపిస్తాం ప్రజా శ్రేయస్సు కోసం ఎన్ని అక్రమ నిర్బంధాల కైనా మేము సిద్ధం అధికారం మీకు శాశ్వతం కాదు అని గుర్తుంచుకోండి .మీ అధికారాన్నీ ప్రజలు గద్దె దించే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి. ప్రజలు మీకు తగిన విధంగా బుద్ధి చెబుతారు. ప్రశ్నించే వారిని ప్రతిపక్షాలను అరెస్టులతో ఎన్ని రోజులు భయభ్రాంతులకు గురి చేస్తారు. చిన్నంబావి మండలం లో అరెస్టు అయిన వివిధ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, బిజెపి పార్టీ మండల నాయకులు.

# జర్నలిస్టుల మనోభావాలను దెబ్బతీసిన రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలి

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ**

**వనపర్తి టౌన్, ఆగస్టు 2 (ప్రజా జ్యోతి):** జిల్లా కేంద్రంలోని బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో శనివారం పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్ర రావు ఆదేశం మేరకు మహా సంపర్క్ అభియాన్ లో భాగంగా ఆగస్టు 3, 4 తేదీలలో ఇంటింటికి బిజెపి ఇంటింటికి పోలింగ్ బూత్ అధ్యక్షుడు యోజనలో భాగంగా పోలింగ్ బూతు పరిధిలోని ప్రతి ఇంటికి పోలింగ్ బూత్ అధ్యక్షుడు కమిటీ సభ్యులు వెళ్లి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వికసిత్ భారత్ అభివృద్ధి లక్ష్యాలు మోడీ ప్రభుత్వం సాధించిన విజయాలు సాధించిన ప్రగతిపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఉత్తుత్తి గ్యారెంటీలు, ఉద్దెర హామీలతో అధికారంలోకి వచ్చి రెండేళ్లయిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేని అసమర్ధదద్దమ్మ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందుంచాలని తెలిపారు. గ్రామాలలో వార్డు మెంబర్లు సర్పంచుల ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికలు పూర్తయి 18 నెలలైన స్థానిక ఎన్నికలు నిర్వహించే దమ్ము ధైర్యం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేదని ఆరోపించారు. స్పెషల్ ఆఫీసర్లు, కార్యదర్శుల పాలనతో గ్రామాలు పూర్తిగా అంధకారంలో కొట్టుమిట్టాడుతున్నాయని స్థ స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఓట్లు వేసే అవకాశం లేదని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యానికి ఫోర్ పిల్లర్స్ (నాలుగు స్తంభాలుగా) శాసనసభ, కార్యనిర్వాహక శాఖ, న్యాయవ్యవస్థలతో సమానంగ మీడియా వ్యవస్థను అభివర్ణిస్తారని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేస్తూ పౌరుల హక్కులను కాపాడుతాయని అలాంటి ముఖ్యమైన ఫోర్త్ పిల్లర్ మీడియా రంగాన్ని చులకనగా చూస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓనమాలు రానోడు ఏబిసిడిలు రానోడు ఎవడు పడితే వాడు జర్నలిస్ట్ రాసుకోవడం వాళ్ళ తాత జాగీర్ కాదని చెంప చెల్లుమనేలా కొడతానని వ్యాఖ్యానించడం ముఖ్యమంత్రి స్థాయిని దిగజార్చుతుందని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు



అవాకులు చెవాక్కులు పేలిన రేవంత్ రెడ్డికి ఈ ఓనమాలు రాని జర్నలిస్టులే మద్దతుగా నిలిచారనే విషయాన్ని మరిచిపోవద్దని హితవు పలికారు. 20 నెలలైనా హామీలను అమలు చేయకుండా ఢిల్లీ నుండి రిమోట్ కంట్రోల్ ద్వారా ప్రభుత్వాన్ని నడిపిస్తున్న అసమర్ధ దద్దమ్మ ముఖ్యమంత్రి పాలనా వైఫల్యాలను ఎత్తిచూపడంతో అభద్రతాభావంతో ప్రభుత్వ ఉద్యోగులను, మీడియా రంగాన్ని కించపరచడాన్ని బిజెపి తీవ్రంగా ఖండిస్తుందని పేర్కొన్నారు. దశాబ్దాలుగా నీతి నిజాయితీతో అర కొర సంపాదనతో ప్రలోభాలకు లోను కాకుండా భయం బెదురు లేకుండా జర్నలిస్టులు పనిచేస్తుంటారని ఏ వ్యవస్థలోనైనా ఒకరిద్దరు అక్రమ మార్గం పడితే ఆ వ్యవస్థను పూర్తిగా ద్వేషించడం దూషించడం తగదని ఘాటుగా స్పందించారు. వెంటనే జర్నలిస్టులకు బేషరతు క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో జర్నలిస్టులకు మద్దతుగా బిజెపి వనపర్తి జిల్లా కమిటీ ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రామన్ గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి బిజెపి జిల్లా మీడియా ఇన్చార్జ్ పెద్దిరాజు వెంకటేష్ నాయుడు బొడ్డుపల్లి వెంకటేష్ సుగురూ రాములు ఆగ పోగు కుమార్ బిజెపి పట్టణ అధ్యక్షుడు ఏ రాజశేఖర్ గౌడ్ పట్టణ ప్రధాన కార్యదర్శులు దంతజు నవీన్ నల్లవతుల అరవింద్ రాయన్న సాగర్ ఉండే కోటి అంజి ఉపేందర్ యాదవ్ కూ న శ్రీకాంత్ ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు ఎన్ రవికుమార్ పడమంచి శివ చంద్రశేఖర్ విజయసాగర్ యువమోర్చా పట్టణ అధ్యక్షుడు మండల రాజు ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు చాణిక్య తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న నారాయణపేట జిల్లా కలెక్టర్



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఆగస్టు02:**నీతి ఆయోగ్ సంపూర్ణ అభియాన్ (జూలై 1 నుండి సెప్టెంబర్ 30, 2024 వరకు)లో భాగంగా నర్వ బ్లాక్ ఆరోగ్యం, పోషకాహారం మరియు సామాజిక అభివృద్ధి (ఎస్ ఎచ్ జి) రివాల్వింగ్ ఫండ్)లోని ఆరు సూచికలలో ఐదు సూచికలను సంతృప్తపరిచింది. దీని కోసం నీతి ఆయోగ్ కీలక పనితీరు సూచికల సంతృప్తత ఆధారంగా జిల్లా కలెక్టర్లకు అవార్డులను ప్రకటించింది. అందులో భాగంగా నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఐ.ఏ.ఎస్ శనివారం రాజ్‌భవన్‌లో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా వెండి పతకాన్ని అందుకున్నారు.సంపూర్ణత అభియాన్ సమయంలో నర్వ బ్లాక్‌లో సంతృప్తమైన సూచికలు ఇలా ఉన్నాయి. 1. ప్రసూతి సంరక్షణ నమోదులో వంద శాతం,2..రక్తపోటు స్క్రీనింగ్ లో వంద శాతం,3.డయాబెటిస్ స్క్రీనింగ్ లో వంద శాతం, 4. గర్భిణీ స్త్రీలకు అనుబంధ పోషకాహార ఆహారాన్ని అందించడం లో వంద శాతం,5.స్వయం సహాయక సంఘాల మహిళలకు బ్యాంక్ లింకేజీని అందించడం లోనూ వంద శాతం సంతృప్తి గా ఉండటంతో అవార్డు లభించింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి, గవర్నర్ ప్రిన్సిపల్ కార్యదర్శి, ప్రణాళిక సంఘం ప్రిన్సిపల్ కార్యదర్శి, సెర్ఫ్ సీ ఈ వో పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టాస్క్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు




**కల్వకుర్తి, ఆగస్టు 2 (ప్రజా జ్యోతి):** కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ప్రిన్సిపాల్ డాక్టర్ శర్వాణి ఆధ్వర్యంలో తెలంగాణ అకాడమిక్ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ మహమ్మద్ సిరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు అవగాహన సదస్సు కల్పించారు. వారు మాట్లాడుతూ కళాశాలలో టాస్క్ నిర్వహించే కోర్సులను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరాలని వారు సూచించారు. అదేవిధంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉండి రెగ్యులర్ కోర్సులతోపాటు టాస్క్ వారు అందించే స్కిల్ డెవలప్మెంట్ కోర్సుల తో ఉన్నతమైన ఉద్యోగాలు సాధించవచ్చునని వారు తెలిపారు కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ , కోఆర్డినేటర్, అధ్యాపక అధ్యాపకేతర మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.